క్లుప్తంగా

చరణ్ అరెస్ట్ సరికాదు..

ఖమ్మంమయూరిసెంటర్: గొత్తికోయల సమస్యలపై ర్యాలీ నిర్వహించేందుకు కరపత్రాలను పంచుతున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని పార్టీ కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ డివిజన్ నాయకుడిపై మావోయిస్టు అని కేసు మోపడం భద్రాద్రి పోలీసులు అక్రమ వ్యవహారాలకు నిదర్శనమని, ఈ కేసును పోలీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధిహామీ పనులు కల్పించాలి

ఖమ్మంరూరల్: ఖమ్మం కార్పొరేషన్లో విలీనమైన గ్రామాల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నెకంటి సంగయ్య కోరారు. ఆదివారం కైకొండాయిగూడెం, రామన్నపేట గ్రామాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఉపాధి పనులను సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు కూలీ రూ.600 నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గద్దల నాగయ్య, రత్తమ్మ, జనార్ధన్, వీరబాబు, చిన్నప్ప, కృష్ణయ్య, శ్రీనివాసరావు, గోపయ్య, వీరయ్య పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావును ఆదివారం ఖమ్మంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్, నాయకులు తల్లమల్ల హుస్సైన్, తాళ్లపల్లి రవి, గీద్ల పరంజ్యోతిరావు, మేకతొట్టి కాంతయ్య, సంపత్, గాంగాధర్, యోనా పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఖమ్మంఅర్బన్: పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని కార్పొరేటర్ లకావత్ సైదులు అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బూత్ కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆరు పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఇంటింటికి వెళ్లి ఆరు పథకాల కార్డులను పంపిణీ చేయాలన్నారు.

సత్యశోధక్ సమాజ్ 150వ మహోత్సవం



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: మహాత్మ జ్యోతిబా పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న క్రమంలో ఆదివారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జ్యోతిరావు పూలే దంపతులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ షేక్ నజీమా, కోకన్వీనర్ భద్రూనాయక్, నరేంద్ర, ఉపేంద్రబాయి, రవి, అఖిల్, కోటేశ్‌నాయక్, రామునాయక్, జంపానాయక్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మార్క్ ఆంటోని
వినోద	ది నన్
సాయిరాం	మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి
ఆదిత్య	7జీ బృందావన కాలనీ
శ్రీనివాస	జవాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	5
వంకాయ	60		20
బెండకాయ	36	పాలకూర	4
పచ్చిమిర్చి	40		20
కాకర	26	చుక్కకూర	4
బోడ కాకర	120		20
బీర	36	తోటకూర	5
దొండ	20		10
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	70		20
గోరుచిక్కుడు	30	మెంతికూర	4
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	36		20
క్యాప్సికం	36	-ఖమ్మం వ్యవసాయం	

పేరుకే బృందావనం..!

సమస్యల లోగిలిలో కాలనీ

- అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ లేక ఇబ్బంది
- వేసిన మిషన్ భగీరథ పైపులకు కనెక్షన్ ఇవ్వని వైనం
- ఐదేళ్లుగా కాలనీవాసుల అవస్థలు



మిషన్ భగీరథ పైపులైన్‌కు ఇవ్వని కనెక్షన్

ఖమ్మంవన్‌టౌన్: పేరుకే అది 'బృందావనం'.. వెళ్లి చూస్తే సవాలక్ష సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. 2017 సంవత్సరంలో ఏర్పడిన ఈ కాలనీ ఐదేళ్లవుతున్నా ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగడి.. అక్కడే అన్న చందాన ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. ఖమ్మం పట్టణం నేడు నగరంగా రూపాంతరం చెందుతున్నా.. 16వ డివిజన్‌లో ఉన్న ఈ కాలనీ మాత్రం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటుంది. కాలనీ సమస్యలు పరిష్కరించాలని కేఎంసీ కమిషనర్‌కు పలుమార్లు వినతులు సమర్పించినా ఏ ఒక్కరూ ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం నుంచి విజయవాడకు వెళ్లే మెయిన్‌రోడ్డు పక్కనే ఉన్నా.. కాలనీలో మాత్రం ఎటువంటి సౌకర్యాలు లేవని చెబుతున్నారు. గత రెండు నెలల క్రితం ఈ కాలనీకి వచ్చిన కమిషనర్ ఆదర్శ్ సురభి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి నేటి వరకూ ఒక్క సమస్యకు పరిష్కారం చూపలేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

పడకేసిన ప్రకృతివనం..

కాలనీవాసుల కోసం ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదదీరేందుకు పార్కు (పట్టణ ప్రకృతి వనం) ఏర్పాటు చేశారు. అంతా బాగానే అందులో పిల్లల ఆటవిడుపుకు, పెద్దల వాకింగ్‌కు కానీ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. వ్యాయామం కోసం ఏర్పాటు చేస్తానన్న ఓపెన్‌జిమ్.. కలగానే మిగిలిపోయింది.

పైపులు వేశారు.. కనెక్షన్ మరిచారు..

రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి తాగునీటి సమస్యను తీరుస్తుంటే.. మా కాలనీలో మాత్రం ఇంటింటికీ పైపులైన్ వేసి.. కనెక్షన్లు ఇవ్వడం మరిచారు. ఈ విషయమై పలుమార్లు కేఎంసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. అంతేకాక డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లల్లో వాడుకున్న నీరంతా రోడ్లపైకి చేరుతోంది. ఖాళీ ప్లాట్లలో వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తోంది. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి సీజనల్ వ్యాధుల బారిన పడతామేమోనని భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నికల సమయంలోనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీ సమస్యలు తీరుస్తారని కాలనీవాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



16వ డివిజన్‌లో ఖాళీ ప్లాట్‌లో నిలిచిన నీరు



నిరుపయోగంగా ఉన్న పట్టణ ప్రకృతివనం

సమస్యలు బోలెడు..



మా కాలనీలో సమస్యలు బోలెడున్నాయి. చాలా ఏళ్ల నుంచి డ్రెయినేజీ వ్యవస్థ, అంతర్గత రోడ్లు లేవు. ఫలితంగా మురికి నీరంతా రోడ్లపై చేరుతోంది. మిషన్ భగీరథ పైపులు ఇంటింటికి ఏర్పాటు చేశారు కానీ వాటికి కనెక్షన్లు ఇవ్వడం మరిచారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు మా కాలనీపై దృష్టి సారించాలి.

– చుంచు వెంకయ్య, కాలనీ అధ్యక్షుడు

పట్టించుకోవడం లేదు..



ఏళ్లుగా ఉన్న కాలనీ సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు చెబుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేశారు కానీ అందులో సౌకర్యాలే లేవు. ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటవిడుపుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలి.

– సత్యాల సుధాకర్, కాలనీ వాసి

కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ ప్రియాంక, పక్కన ఆత్మచైర్మన్ లక్ష్మణ్ అధికారులు

రఘునాథపాలెం: రైతులు తమకు ఉన్న కొద్ది పొలాల్లో కూరగాయల సాగుతోపాటు, పండ్ల తోటలు పెంచుకొని అధిక లాభాలు గడించాలని ఆత్మకమిటీ చైర్మన్ భూక్యా లక్ష్మణ్‌నాయక్, జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంకలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఉద్యానవన, వ్యవసాయ మార్కెటింగ్, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుశిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పండ్ల, కూరగాయల సాగుకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పండించిన కూరగాయలు, పండ్లు అమ్ముకునేందుకు ప్రభుత్వం రైతుబజార్లను కేటాయించిందన్నారు. సమీకృత మార్కెట్ ఎస్టేట్ ఆఫీసర్ శివ మాట్లాడుతూ.. ఖానాపురం సమీకృత శాకాహార, మాంసాహార మార్కెట్‌లో స్టాల్స్ కావాల్సిన రైతులు దరఖాస్తు ఫారంతో పాటు, తమ యొక్క ఆధార్ కార్డు కూరగాయలు సాగు చేస్తున్నట్టు ఉద్యానవన శాఖ అధికారి నుంచి సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు ఎస్టేట్ ఆఫీసర్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టీకల్చర్ ఆఫీసర్ మీనాక్షి, కుర్ర భాస్కర్ రావు, జాటోత్ సూర్యా, మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సర్పంచులు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ సెంటర్ నందు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, సేవాలాల్ సేన, గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య, గిరిజన ఉపాధ్యాయ సంఘం, లంబాడీ ఐక్యవేదిక తదితర సంఘాలు సంయుక్తంగా నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం నాయకుడు బానోత్ బిక్కినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీలను కలిపి ఒకే కమిషన్ ఏర్పాటు చేయటం సరికాదని ప్రత్యేకంగా గిరిజలకు కమిషన్ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా నాయకులు గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య కృష్ణ, నెహ్రూ, తేజావత్ శివాజీ, మోతిలాల్, అనిల్, లంబాడీ ఐక్యవేదిక ధరావతు నరేష్, నాయకులు ధరావతు రామ్మూర్తి నాయక్, బానోతు కిషన్, బానోతు చంద్రం నాయక్, అజ్మీర సుశీల భాయ్, వీరు నాయక్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది బీసీల రాజ్యమే

ఖమ్మం మామిళ్లగూడెం: రాబోయేది బీసీల రాజ్యమేనని పలువురు బీసీ నాయకులు అన్నారు. ఆదివారం బీసీ జేఏసీ కార్యాలయంలో తెలంగాణలో రాజకీయాలు -బీసీల పాత్ర అనే అంశంపై డిబేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీల ఐక్యత ద్వారా ఖమ్మం జిల్లాలో మూడు స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీజేఏసీ గౌరవ అధ్యక్షుడు పాల్వంచ రామారావు, డాక్టర్ కేవి.కృష్ణారావు, టీవీరాజు, చైతన్య, సత్యనారాయణ, మంద సరస్వతి, గోపగాని శంకర్ రావు, లిక్కి కృష్ణారావు, శ్రీనివాసరావు, రవీందర్, వెంకటేశ్వర్లు, మస్తాన్, నాగుల్‌మీరా, తీగలరాము తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ జయంతిని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 26న ఖమ్మంలో జరిగే చాకలి ఐలమ్మ జయంతికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ బీసీ ఫ్రంట్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేవి.కృష్ణారావు, తెలంగాణ చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధకచక్షురాలు కొత్తకొండ్ల శ్రీలక్ష్మి కోరారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను వారు పరిశీలించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ఉపాధ్యక్షుడు సట్టు వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి కృష్ణవేణి, జిల్లా అధ్యక్షుడు దుంపటి నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సట్టు సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి జక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖమ్మం వైద్యవిభాగం: జీఓ నంబర్ 142ను రద్దు చేయాలని డిమాండ్ చూస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం నగరంలోని నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టులాంటి ఈ జీఓను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల నుంచి సమాచారాన్ని, సలహాలు, సూచనలు తీసుకోకుండా తమ ఇష్టానుసారంగా ఈ జీఓ విడుదల చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. అక్టోబర్ 5లోపు జీఓ రద్దు కానిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.

గద్దెనెక్కేందుకు మహిళా బిల్లు

నేలకొండపల్లి: మణిపూర్ ఘటనను మరిపించి ఎన్నికల్లో గద్దెనెక్కేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఆరోపించారు. మండలంలో ఆదివారం జీపు జాతాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... కేంద్రం మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అక్టోబర్ 5న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద భారీ నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ర్యాలీ ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లం లక్ష్మి, బుగ్గవీటి సరళ, బండి పద్మ, మేరుగు రమణ, సుమతి, బేబీ, జ్యోతి, వెంకట్రావమ్మ, పద్మ, పడిశాల పుణ్యవతి, వీరమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

'గ్రూప్–1' రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం



ఖమ్మంమయూరిసెంటర్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు



ఖమ్మం రాపర్తినగర్: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

ఖమ్మంమయూరిసెంటర్: గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. ఆదివారం యూనివర్సిటీ అనుబంధ పీజీ కళాశాల ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీతో రెండోసారి నిర్వహించిన గ్రూప్ అండ్ ప్రిలిమ్స్ పరీక్షను కూడా రద్దు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి హాల్‌టికెట్‌లోని ఓఎంఆర్ షీట్లు అందలేదని కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు మరోసారి పరీక్షలు రద్దు చేయడం రాష్ట్ర ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువరాజ్, శివనాయక్, చందూలాల్, సుకుమార్, నరేష్, గోపి, వినయ్, గణేష్, నరసరావు, సురేష్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం రాపర్తినగర్: మరోసారి తెలంగాణ గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావటానికి ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యమే కారణమని, వెంటనే టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేసి లక్షనష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్ డిమాండ్ చేస్తూ ఖమ్మం ఎన్నెస్పీ క్యాంపు రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. నాయకులు చింతల రమేష్, వీరబాబు, మంగపతి, మధు, నాగరాజు, మురళి, సురేష్, శెభాష్‌రెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.

భూపతిరావుకు నివాళి..



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: పాలేరు మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధులు భీమపాకం భూపతిరావు ప్రథమ వర్ధంతిని ఆదివారం భద్రాచలంలో నిర్వహించగా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పాల్గొని భూపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన కుమారుడు, హైకోర్టు న్యాయమూర్తి నగేష్, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు సర్పంచ్ నామా ప్రసాద్ మాతృమూర్తి వెంకటరావమ్మ మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పాపాయిగూడెంలో పరామర్శించారు. సొసైటీ వైస్ చైర్మన్ రాజు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం

కూసుమంచి: కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు, కర్షకులు సంఘటితంగా పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం పాలేరులోని బీవీరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం వేలాది కోట్ల ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు విక్రయిస్తోందని, చివరికి ఎల్ఐసీ, రైల్వేలైన్లు కూడా అమ్మకానికి పెట్టారని విమర్శించారు. లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించే పరిస్థితికి తీసుకవచ్చాడన్నారు. మళ్లీ ఎన్నికల సమయం కావటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బూటకపు మాటలతో ప్రజల వద్దకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు కే.సురేష్, గిరి, బాబురావు, కల్పన, వీరేందర్, రవి, నాగేశ్వరరావు, కృష్ణ, వెంకటేశ్వర్లు, యాకోబు, శ్రీలత, శ్రీనివాసరావు, సురేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపాలెం: మండలంలోని కేవీ బంజర గ్రామంలో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అజ్మీరా వీరునాయక్, నాయకలు రవికిరణ్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ మనోహర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అజ్మీర రవి, నాయకులు బాబు లాల్, శ్రీను పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని శాంతినగర్ హైస్కూల్ 1975–76వ పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువులైన కృష్ణమూర్తి, డివిఎన్ చారి, సీతారామారావు, రామారావు, ప్రస్తుత హెచ్ఎం కృష్ణకుమారిలను ఘనంగా సన్మానించారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

కూసుమంచి: ఈ నెల 27న కూసుమంచిలోని గంగాదేవి చెరువులో జరిగే నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం తహసీల్దారు సంపత్‌కుమార్, సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్సై రమేష్‌కుమార్, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ చెన్నా మోహన్‌తో కలిసి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్య పనులు, లైటింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

రఘునాథపాలెం: స్వచ్ఛతా హీ సేవా కార్యాక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వీధులన్నీ చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. పరిశుభ్రమైన స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దుదాం అంటూ అందరు కలిసి శ్రమదానం చేశారు. జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక, సర్పంచ్ గుడిపుడి శారదరామారావు, ఉపసర్పంచ్ కుందే సాహేబ్, ఏపీఎం శారద, వార్డుసభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు

గణేశ్ మండపాల్లో పూజలు, అన్నదానాలు

గణేశ్ నవరాత్రుల సందర్భంగా మండపాల్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: అన్నదానం ప్రారంభిస్తున్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



ఖమ్మంమయూరిసెంటర్: మధురానగర్ ఏరియాలో..



తిరుమలాయపాలెం: కొక్కిరేణిలో ఆర్థికసాయం అందజేస్తున్న పొంగులేటి ప్రసాదరెడ్డి



సోలీపురంలో..



పూజల్లో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మంక్రైం: రంగనాయకుల గుట్టలో..



కామేపల్లి: ముచ్చర్లలో..



ఖమ్మంవన్‌టౌన్: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావీద్



ఖమ్మంఅర్బన్: సిద్ధిబుద్ధి సమేత గణపతి స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



ఖమ్మంరూరల్: పూజలు చేస్తున్న దయాకర్‌రెడ్డి



ఖమ్మంగాంధీచౌక్: జూబ్లీపుర శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..



నేలకొండపల్లిలో..